మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# పెండింగ్ కేసులను వేగవంతం చేయాలి

**- ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయొద్దు, - ఎస్పీ జానకీ ధరావత్**



ఫైళ్లను పరిశీలిస్తున్న ఎస్పీ జానకీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు10,ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్ కార్యాలయం వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ డి.జానకి వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా పోలీస్ అధికారి డి. జానకి మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి వివిధ విభాగాల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ సర్కిల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని,ట్రాఫిక్ వ్యవస్థను మరింత క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. అలాగే, ఇటీవల సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించడం, బాధితులకు తక్షణ సహాయం అందించడంలో పోలీసు అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు. మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, దొంగతనాలు వంటి ఘటనలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఎస్పీ అన్ని రికార్డులు, రిజిస్టర్లు, దర్యాప్తు ఫైళ్లను స్వయంగా పరిశీలించి, సిబ్బంది యొక్క పనితీరు, క్రమశిక్షణ, ప్రజా సేవా ధోరణి గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విధుల్లో నిజాయితీ, బాధ్యత, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ రమణారెడ్డి, మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్, మహబూబ్‌నగర్ రూరల్ ఎస్సై, హన్వాడ ఎస్సై, నవాబుపేట్ ఎస్సై, కోయిలకొండ ఎస్సై, మహమ్మదాబాద్ ఎస్సై ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

## పేద విద్యార్థుల ఉన్నత విద్యకు
# దాతలు సహకరించాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- నీట్ ర్యాంకర్ రాజేశ్వరికి ఆర్థిక చేయూత
- విద్యానిధి నుంచి రూ.25వేలు అందజేత

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు10,ప్రభాతవార్త:** మెడికల్ కాలేజీలో ప్రవేశం పొంది, ఫీజు చెల్లించలేని దీనస్థితిలో ఉన్న మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని మాచన్ పల్లి తండాకు చెందిన వర్యానాయక్, కమలమ్మ ల కుమార్తె కె.రాజేశ్వరికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అండగా నిలిచారు. రాజేశ్వరి నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ లో 6526వ ర్యాంకును సాధించి, మహేశ్వరం ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో రెండవ విడత ద్వారా ఎంబిబిఎస్‌లో సీటు పొంది, ఫీజు చెల్లించలేని దీనస్థితిలో ఉన్నారు. ఈసందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో ఆమె కలిసింది. తాను ప్రభుత్వ గుండుమాల్ మాడల్ కళాశాలలో ఇంటర్ చదివానని, తనకు ఇంటర్మీడియట్ లో 969 మార్కులు వచ్చాయని, మంచిగా చదువుకొని పేదలకు సేవ చేయాలనే కోరిక ఉందని ఎమ్మెల్యేకు తెలిపింది. తన ఇంటి ఆర్థిక పరిస్థితి బాగా లేదని తన తండ్రి వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని ఎమ్మెల్యే గారికి వివరించారు, ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి, విద్యా నిధి నుంచి రూ.25 వేల ఆమెకు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి సరస్వతి పుత్రకలను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మోతీలాల్, నాయకులు హరికిషన్,జిఎంఆర్, రవీందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఓటు చోరీ వ్యతిరేక సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## ఓటు చోరీతో ప్రజాస్వామ్యాన్ని
# ఖూనీ చేస్తున్నారు : ఎమ్మెల్యే

**నారాయణ పేట, అక్టోబరు 10 ప్రభాతవార్త :** నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ ఒకే ఇంటి నంబరుపై పదుల సంఖ్యలో ఓటర్లను నమోదు చేస్తూ కొందరు ఓటు చోరీకి పాల్పడి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో ఓటు చోరీ వ్యతిరేక సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి సంతకం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఓటు చోరీ చేయడం అంటే ప్రజల హక్కులను దొంగలించడం రాజ్యాంగాన్ని అవమానించడం అని పేర్కొన్నారు. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయాలన్న కుట్రలో భాగంగా కొన్ని రాష్ట్రాల్లో ఓటు చోరీ జరగిందని ఆరోపించారు. మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఘటనలకు సంబంధించి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆధారాలు సమర్పించారని తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ ఓట్లను అక్రమంగా తొలగించడం జరుగుతోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా -మిగతా4లో..

# పనిలో పారదర్శకత ఉండాలి

- ఆర్.టి. ఐ చట్టం ద్వారా నిర్ణీత సమయంలో సమాచారం ఇవ్వాలి
- జిల్లాస్థాయి అధికారులకు వివిధ శాఖల పి. ఐ ఓ.లు, ఏ .పి. ఐ.ఓలకు ఓరియంటేషన్ ప్రోగ్రాం
- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు10, ప్రభాత వార్త:** ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించిన సమాచార హక్కు చట్టం, 2005 పైన జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులందరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేంది ర బోయి అన్నారుఅక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయిలో అన్ని శాఖల అధికారులకు,పౌర సమాచార అధికారులు,సహాయ పౌర సమాచార అధికారులకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా పౌరులకు సాధికారత కలిగిందని... అధికారులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునే హక్కు పౌరులకు లభించిందన్నారు. సమాచార హక్కు చట్టం రావటానికి ఎంతో పోరాటం జరిగిందని,రామన్ మెగసెసే అవార్డ్ గ్రహీత సామాజిక వేత్త సందీప్ పాండే,మాజీ ఐ. ఏ.ఎస్ అధికారిణి అరుణా రాయ్ లాంటి వారు ఎందరో కృషి చేశారని అన్నారు. సంబంధించిన దరఖాస్తు లని నిర్ణీత వ్యవధిలో సమాచారం అందించాలని,అదే విధంగా అప్పీల్ దరఖాస్తులు కూడా సమాచారం అందించాలని అన్నారు. కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ శాఖలకు పంపించిన ఆర్ టి. ఐ దరఖాస్తులు కొన్ని శాఖలలో పెండింగ్ లో నున్నట్లు, సమాచారం వెంటనే దరఖాస్తు దారునికి అందించి కలెక్టర్ కార్యాలయంలు కాపీ పంపించాలన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బంది కి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# రంగంలోకి ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం

- వృద్ధ దంపతుల కోసం గాలింపు చర్యల పర్యవేక్షణ
- బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ
- పోతిరెడ్డి చెరువును వద్ద వరదను పరిశీలించిన కలెక్టర్ విజయేంద్ర బోయి



చెరువు వద్ద పరిస్థితి సమీక్షిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**జడ్చర్ల,అక్టోబరు10,ప్రభాతవార్త :** వర్షాలు కారణంగా చెరువులు,వాగులు నిండి లో లెవెల్ కాజ్ వేల పై,రహదారులపై పొంగి ప్రవహిస్తున్న నీటి ప్రవాహం వైపు ప్రజలు వెళ్ల వద్దని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ జడ్చర్ల మండలం కిష్టారం గ్రామం నుండి అంబటాపుర్ వెళ్ళే దారిలో పోతిరెడ్డి చెరువు అలుగు పారి నీటి ప్రవాహంలో గురువారం దంపతులు గల్లంతైన ప్రాంతాన్ని కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. వర్షాల వల్ల జడ్చర్ల మండలం అంబటాపురం గ్రామానికి చెందిన తానేం బాలయ్య, రాములమ్మ దంపతులు కిష్టారం నుంచి అంబటాపుర్‌కు నడిచి వెళ్తున్న క్రమంలో పోతిరెడ్డి చెరువు అలుగు పారి ప్రవహించే నీటి ప్రవాహంలో చిక్కుకుని గురువారం సాయంత్రం గల్లంతైనారు. మార్గమధ్యలో ఉన్న పోతిరెడ్డి చెరువు మూడు సంవత్సరాల అనంతరం అలుగు పారింది. నీళ్లన్నీ కిష్టారం నుంచి అంబటాపుర్ కు వెళ్ళే రోడ్ పైకి వచ్చాయి అలుగు పారుతున్న నీళ్లలో నడిచి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. ఎస్.డి.ఆర్. ఎఫ్ 15మంది సభ్యుల బృందం వారి కోసం గురువారం నుండి గాలింపు చర్యలు చేపట్టాయి. జిల్లా కలెక్టర్ కిష్టారం నుండి చెరువు ప్రవహించే ప్రాంతం వరకు సుమారు 5 కిలోమీటర్లు ప్రయాణించి ఎస్.డి.ఆర్. ఎఫ్ జిల్లా అగ్నిమాపక అధికారి కిశోర్ ఆధ్వర్యంలో చేపట్టిన గాలింపు సహాయ చర్యలను పర్యవేక్షించారు. తానేం బాలయ్య, రాములమ్మ దంపతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని పరామర్శించారు. వారికి ప్రభుత్వ పరంగా వచ్చే సహాయం అందించనున్నట్లు తెలిపారు. కిష్టారం నుండి అంబటాపుర్ వెళ్ళే మార్గమధ్యం లో మంజూరైన రోడ్డు పనులు చేపట్టి లో లెవెల్ కాజ్ వే స్థానం లో హై లెవెల్ కాజ్ వే బ్రిడ్జి నిర్మించాలని,గ్రామస్థులు కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని పంచాయతీ రాజ్ డి.ఈ ని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి కిషోర్ ,ఆర్.డి. ఓ నవీన్,తహశీల్దార్ నరసింహారావు తదితరులు ఉన్నారు.

# సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వం అండ : ఎమ్మెల్యే మేగారెడ్డి



రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, అక్టోబరు 10 ప్రభాతవార్త :** సాగు చేసుకునే రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వేరుశనగ రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలోని రైతు వేదికలో ఉచిత వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమొదటినుంచి రైతులని ఆదుకున్నది ఇందిరమ్మ ప్రభుత్వమేనని, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కాలువలు తవ్వి సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ మనకందరికీ అండగా ఉందని కాంగ్రెస్ పార్టీతోనే నేడు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీలాంటి అనేక కార్యక్రమాలు నిరుపేదలకు అందుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు మార్కెట్‌యార్డ్ అధ్యక్షులు ప్రమోద దిని రెడ్డి, ఉపాధ్యక్షులు రామ కృష్ణారెడ్డి,విజయ వర్ధన్ రెడ్డి, పెబ్బేరు మండల సింగిల్ విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి, మాజీ జెడ్పి టిసిలు రమేష్‌గౌడ్, పెబ్బేరు మాజీ ఎంపీపీ కురుమూర్తి, వెంకటస్వామి, నాయకులు రంజిత్‌కుమార్ సురేందర్‌గౌడ్ యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం రా మ్‌రెడ్డి,రంజిత్ కుమార్ శ్రీరంగా పురం నాయకులు శ్రీహరి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**ట్రాక్టర్ నడిపిన ఎమ్మెల్యే...**

వనపర్తి మున్సిపాలిటీ సేవలు కోసం దాదాపు కోటి రూపాయల వ్యయంతో కొత్తగా కొనుగోలు చేసిన ట్రాక్టర్లు, ఆటోలు, డోజర్లను శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.ఈసందర్భంగా వనపర్తి మున్సిపాలిటీ నుంచి క్యాంపు కార్యాలయం వరకు కొత్తగా కొనుగోలు చేసిన ట్రాక్టర్లు నడుపుతూ తీసుకొచ్చారు. ఈ వాహనాల ప్రారంభ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే మాట్లాడుతూ దినదిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణా శుభ్రత అవసరం రీత్యా కొనుగోలు చేసిన ఈ వాహనాల సేవలను పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగపడేలా సమర్థవంతరంగా వినియోగించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్, మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్లు, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలానికి అనుగుణంగా
# నైపుణ్యం పెంపొందించుకోవాలి

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**


**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు10,ప్రభాతవార్త :** మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నగరంలోని శిల్పారామం లో నిర్మాణ్ ఓ ఆర్ జి మరియు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు నైపుణ్యంతోపాటు నాణ్యతను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత ఉపాధి అవకాశాల కల్పనకు ఆధునిక సాంకేతికతతో కూడిన పరిజ్ఞానం చాలా అవసరమని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. స్థానికంగా ఉద్యోగ అవకాశాలు లభించాలంటే, స్థానికంగా మన పిల్లలకు మంచి నైపుణ్య శిక్షణ ఇప్పించాలని తద్వారా వారికి వివిధ పేరెన్నిక గల కంపెనీలలో ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. టాస్క్, అమరరాజా ,సెట్విన్ సంస్థ లలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేశారని, అన్ని విధాలా వారికి సహాకారం అందిస్తున్నామని ఆయన చెప్పారు. అలాగే మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో 1000 మంది మహిళలకు వివిధ కోర్సుల్లో ఇప్పటికే నైపుణ్య శిక్షణ అందించినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, చర్ల శ్రీనివాసులు, శ్రీనివాస్, శివ నవత కనికె తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైన్స్ టెండర్ల
# స్వీకరణకు సెలవు లేదు

**జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్**

**వనపర్తి ప్రతినిధి, అక్టోబరు 10 ప్రభాతవార్త :** కొత్త మద్యం దుకాణాలకు టెండర్లు దాఖలు చేసేందుకు నోటిఫికేషన్ విడుదలై పక్షం రోజులు అవుతున్న టెండరుదారులు దాఖలు చేసేందుకు అనాసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు రెండు దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తెలిపారు. ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రెండో శనివారం కూడా ఏలాంటి సెలవు లేకుండా అధికారులు అభ్యర్థులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారని అందుకు అభ్యర్థులు నిరుత్సాహం చెందకుండా.. రెండో శనివారం కార్యాలయానికి సెలవు ఉంటుందన్న ఆలోచన పక్క పెట్టి దాఖలు చేసే అభ్యర్థులు వచ్చి వారి టెండర్‌కు సంబంధించిన దస్త్రాలను ఇవ్వాల్సిందిగా ఒక ప్రకటనలో కేటాయించనున్నారు. కొత్త దుకాణాలకు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు లైసెన్స్ కాల పరిమితిగా నిర్ణయించారు. అలాగే టెండర్ ఫీజును రూ.3 లక్షలుగా నిర్ణయించారు. గతంలో టెండర్ ఫీజు రూ.2లక్షలు ఉండగా.. ఇప్పుడు ఒక లక్ష అదనంగా పెంచుతూ మూడు లక్షలుగా తేల్చారు. ఫీజు మొత్తాన్ని ఒకేసారి కాకుండా ఆరు విడతలుగా చెల్లించే వెసులుబాటు కల్పించాలని తెలిపారు.

## కోర్టు తీర్పుతో డీలపడ్డ
# రాజకీయ పార్టీలు




**వీపనగండ్ల అక్టోబర్ 10, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం తొమ్మిదో తేదీ నోటిఫికేషన్ విడుదల చేయడంతో పాటు ఆయా తేదీలలో ఎన్నికలు మూడు విడతలు గా నిర్వహించాలని నిశ్చయించిన విషయము తెలిసిందే దీనితో రాష్ట్ర ప్రభుత్వము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించడంతో ప్రభుత్వపరంగా వాటిపై కొందరు కోర్టుకు వెళ్లగా వారి పిటిషన్లపై 8 9వ తేదీలలో న్యాయాన్ని పరిశీలించిన కోర్టు 6 వారాలు వాయిదా వేస్తూ నిర్ణయించినటువంటి విషయము తెలిసింది దానితోపాటు స్థానిక ఎన్నికలు నిర్వహించవద్దని స్టే ఇవ్వడం వల్ల రాజకీయ పార్టీలు డీల పడడం జరిగింది ఆ పార్టీలో నాయకులు వారి వారి యొక్క జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీలను సర్పంచులను ఎన్నుకోవాలని నిర్ణయించుకుంటున్న సమయంలో కోర్టు ఆ రకమైనటువంటి స్టేట్మెంట్ ఇవ్వడం వల్ల అందరిలో నిరాశ నిస్పృహలు ఏర్పడ్డాయి ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో అని మీమాంసంలో ఉన్న రాజకీయ నాయకులకు -మిగతా4లో..

# కౌకుంట్లలో భారీ వర్షం..

**మళ్లీ జల దిగ్బంధంలో ఇస్రంపల్లి కౌకుంట్ల రహదారి, నీట మునిగిన పంట పొలాలు**



ఇస్రంపల్లి కౌకుంట్ల జలదిగ్బంధంలో రహదారి

నీట మునిగిన పంట పొలాలు

**దేవరకద్ర,అక్టోబరు10 ప్రభాతవార్త:**కౌకుంట్ల మండల కేంద్రం లో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. చెరువు లు,కుంటలు,అలుగు పారాయి. కౌకుంట్లలో 20 సెంటీమీ టర్ల పైగా వర్షపాతం నమోదయింది.ఈసందర్భంగా కౌకుంట్ల ఇస్రంపల్లి గ్రామాల మధ్య గల వాగులో భారీ వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. లోతట్టు -మిగతా4లో..

# పీర్ల సొమ్మును కాజేసి కటకటాల పాలైన ప్రబుద్ధులు

- పీర్లచావిడి దొంగతనం కేసును చేదించిన పోలీసులు
- దొంగతనం చేసిన వ్యక్తే ఫిర్యాదు చేసిన వైనం
- 9.310 కిలోల వెండి ఆభరణాలు, 13.5 కిలోల ఇత్తడి పీర్లు, ఆల్టో కారు, బజాజ్ డిస్కావరీ బైక్ స్వాధీనం



విలేకరులకు కేసు వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ



దొంగతనం చేసిన సొత్తును స్వాధీన పరుచుకున్న పోలీసులు

**వనపర్తి క్రైమ్, అక్టోబరు 10 ప్రభాతవార్త:** మంత్రాలు, జాతకాలు వంటివి చేసి వచ్చే సంపాదనతో తృప్తి చెందక దేవుళ్ళ సొమ్ము కాజేసి తిరిగి జాతకం చెప్పి తన మహిమతో సొమ్ములు గుర్తించినట్లు ప్రజలను నమ్మించి దగా చేయడానికి కుట్ర చేసిన నిందితులు పోలీసులకు దొరికి పోయారు. శుక్రవారం సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వివరాలు వెల్లడించారు. బెక్కెం గ్రామం చిన్నంబావి మండలంలో ఈనెల 7న తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పీర్ల దావిడిలో ఉన్న ఇతడి పీర్లు(8), వెండి గొడుగులు (20), ఉయ్యాలలు (08), చైన్లు (04), కంటాలు (10), గుర్రాలు (05) దొంగతనం చేశారు. వాటి విలువ 2,16,000 రూపాయలు అని నమోదు చేశారు. నేరము చేసిన విధానము:నేరస్తులు సెప్టెంబర్ 21న అమావాస్య రోజున మధ్య రాత్రి పీర్ల చావిడికి వున్న తాళం తీసి తీసి చెక్కపేటలో కట్టి ఉంచిన పీర్లను, వెండి ఆభరణాలను దొంగిలించి ఫిర్యాదారుడు, నేరస్తుడి కారులో పెట్టుకొని, అనంతరం పీర్ల చావిడికి తాళం వేసి పాషా అడ్డకల్ మండలం కందూర్‌లో ఉన్న తన ఇంటిలో పెట్టుకున్నాడు. మళ్ళీ దొంగతనం చేసిన విషయము గ్రామస్తులకు ఎవరికి తెలియకపోవడంతో ఎలాగైనా గ్రామస్తులకు తెలియజేయాలని 7వ తేదీన తెల్లవారుజామున రెండున్నర గంటల సమయంలో నేరస్తులు కలిసి తాళం తీసి పీర్ల చావిడిలో వస్తువులను చిందరవందర చేసి సీసీ కెమెరాలు పగలగొట్టి పోలీసు కుక్కలు గుర్తు పట్టకుండా ఉండాలని పీర్ల చావిడి ముందే తెచ్చుకున్న కారం పొడిని చల్లి అటు నుంచి ఇంటికి వెళ్ళిపోయి ఎవరికి అనుమానం రాకుండా పీర్ల చావిడ్లో దొంగతనం జరిగిందని పోలీసులకు తప్పుడు దరఖాస్తు ఇచ్చారు.

**నేరస్తుని పట్టుకున్న విధానం:**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వెంటనే వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి పాషా అతని స్నేహితులను గ్రామంలోని ఇతర పేర్లు పెట్టి వారిని, కొంత మంది గ్రామస్తులను వివిధ కోణాల్లో తమదైన శైలిలో విచారణ చేయగా నేరస్థుడు పాషా పై అనుమానంతో వారిని విచారించగా నేరం వారే చేసినట్లు -మిగతా4లో..

# జడ్చర్లలో డెంగ్యూ కేసు

**కాలనీలో ఫీవర్ సర్వే కార్యక్రమం చేపట్టిన వైద్య సిబ్బంది,ఆశాలు**

**డ్రైడే కార్యక్రమంలో భాగంగా కాలనీ వాసులకు అవగాహన**

**జడ్చర్ల, అక్టోబరు 10, ప్రభాతవార్త :** జడ్చర్ల పట్టణంలోని గౌరి శంకర్ కాలనీలో ఒకటి డెంగ్యూ కేసు నమోదు అయినది. వివరాలోకి వెళ్లితే గౌరిశంకర్ కాలనీలో లచ్చిరామ్ అనే వ్యక్తి నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతుండడంతో ప్రభుత్వ ఆసుపత్రి వెళ్లి పరీక్షలు చేసనకొనగా డెంగ్యూ అని తేలడంతో డాక్టర్లు అతనిని ఆస్పత్రిలోనే అడ్మిట్ చేసి వైద్య పరీక్షలు అందించారు. అనంతరం గౌరిశంకర్ కాలనీలో శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా కాలనీలో ఫీవర్ సర్వే చేపట్టారు, కాలనీ వాసుల ఇంటి ఇంటికి వెళ్లి శుభ్రతపై అవగాహన కల్పిస్తూ పైరిథర్మ్ ద్రావణాన్ని స్ప్రే చేశారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ కుండా చూసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మణుప్రియ, యం ఎల్‌ఎచ్‌పి డాక్టర్ మాదవి, సూపర్‌వైజర్ బి. సలోమి, జిల్లా మలేరియా (హెల్త్ అసిస్టెంట్) జానకీ రాములు, ఎచ్‌ప ఏఎన్‌ఎం జ్యోతి, ఆశాలు విజయలక్ష్మి, మాదవి ఆర్‌పి సరిత స్వాతి, సిబ్బంది పాల్గొన్నారు.



ఇంటి పరిసరాల్లో పైరిథర్మ్ ద్రావణాన్ని స్ప్రే చేస్తున్న దృశ్యం

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్

**చిన్న చింతకుంట, అక్టోబరు 10 ప్రభాతవార్త :** మండలంలోని వడ్డేమాన్ ప్రభుత్వ జడ్పి ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మాక్ పోలింగ్ కార్యక్రమంలో విద్యార్థులే ఓటర్లుగా, పోటీ చేసే అభ్యర్థులుగా, పోలింగ్ అధికారులుగా, ప్రిసైడింగ్, రిటర్నింగ్ అధికారులుగా, ఎన్నికల కమిషనర్‌గా వ్యవహరిస్తూ ఎన్నికల విధానాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి మురళి కృష్ణ హాజరై మాట్లాడుతూ ఇప్పటి నుంచే విద్యార్థులు ప్రజాస్వామ్య విలువలను అర్థం చేసుకొని భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా మారెందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జి హెచ్‌ఎం మోహన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



మాక్ పోలింగ్ లో మాట్లాడుతున్న ఎంఈఓ

# రైతులకు ఉచిత వేరుశనగ విత్తనాల పంపిణీ

**ఊట్కూర్, అక్టోబరు 10 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండలంలోని పెద్దజట్రం గ్రామ రైతులు కొత్త పంటకు సిద్ధమవుతున్నారు. నేషనల్ మిషన్ ఆన్ ఏడిబుల్ ఆయిల్ సీడ్స్ పథకం కింద 30 క్వింటాలు వేరుశనగ విత్తనాలు 100 సబ్సిడీతో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆఫీసర్ గణేష్ రెడ్డి స్వయంగా రైతులకు విత్తనాలను అందించారు. పొలం పాసు పుస్తకం, ఆధార్ కార్డు ఆధారంగా 50 మంది రైతులు వ్యవసాయ కార్యాలయం వద్ద విత్తనాలను స్వీకరించారు. వ్యవసాయ శాఖ అధికారులు తెలిపినట్లుగా, ఈ పథకం రైతుల పంటల ఉత్పత్తిని పెంచడానికి, ఆదాయాన్ని పెంపొందించడానికి ముఖ్యమని తెలిపారు. రైతులు ఈ పథకం ద్వారా ఆరోగ్యకరమైన వేరుశనగ పంటను నాటి, అదనపు ఆదాయం పొందగలమని ఆనందం వ్యక్తం చేశారు.




వేరుశనగ విత్తనాలు అందజేస్తున్న దృశ్యం

# పారదర్శకతకు నాంది సమాచార హక్కు చట్టం

**నారాయణ పేట, అక్టోబరు 10 ప్రభాతవార్త :** నారాయణపేట స్థానిక చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి సంస్థల ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. మెర్సీ వసంత మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ సంస్థలో పారదర్శకత జవాబుదారీతనం నెలకొల్పడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ చట్టం ద్వారా అవినీతి చర్యలను బయట పెట్టవచ్చని పౌరుల హక్కులను గౌరవించడం, ప్రభుత్వ కార్యాలయాలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేలా చూడడం దీని ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ఈ చట్టం ఆయువుపట్టు వంటిదన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రంగారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. షఫీక్, హైమదు, నిర్మల, సంగీత, జి.శ్రీనివాస్, ఎన్‌సిసి ఇంచార్జ్ సుజాత , అలీ, ఐక్యు ఇంచార్జ్ డా శంకర్. కృష్ణ, కేశవులు, రవీందర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డా. మెర్సీ వసంత

# మా హక్కులను కాలరాయడానికి మీరెవ్వరు

**మీ హక్కులను అడ్డుకున్నామా..? రవి కుమార్ యాదవ్..**

**ధన్వాడ, అక్టోబరు 10 ప్రభాతవార్త :** మా హక్కులను కాలరాయడానికి మీరెవరు. ఏనాడైనా మీ హక్కులను అడ్డుకున్నామా బీసీ సమాజం అంటే ఏమనుకున్నారు. మేమంతా చులకనగా కనిపిస్తున్నామా అంటూ ధన్వాడ మండలం బిఎస్‌పి అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ అన్నారు స్వార్థపూరిత రెడ్డి వర్గంపై ఆయన విరుచుకుపడ్డారు. 79 ఏండ్లుగా బీసీల రాజకీయ హక్కులను దుర్మార్గంగా కుట్రపూరితంగా పదవులు అనుభవించిన రెడ్డి సోదరులు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇచ్చేటప్పుడు 50% రిజర్వేషన్ లిమిట్ గుర్తుకు రాలేదా అంటూ రవి కుమార్ యాదవ్ ప్రశ్నించారు.. బీసీ సోదరులకు 42 శాతం రిజర్వేషన్ ఒక చేతితో ఇచ్చి మరో చేతితో లాక్కున్నారంటూ విమర్శించారు. ఈ విషయంలో బీసీ సమాజం నిద్ర మేల్కొని తిరగబడడానికి సిద్ధంగా ఉండాలంటూ పిలుపునిచ్చారు. న్యాయ పోరాటానికి మద్దతు ఇవ్వడానికి మిగతా సంఘాలు సిద్ధంగా ఉండాలన్నారు.

# ప్రజలను గూడ్స్ వాహనాల్లో రవాణా చేయరాదు

**టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు**

**నారాయణపేట టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త** :నారాయణపేట జిల్లా కేంద్రంలో టౌన్‌లో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించి ప్రజలను, కూలీలను, చిన్న పిల్లలను గూడ్స్ వాహనాలలో రవాణా చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు. ప్రజల రక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రజలను గూడ్స్ వాహనాల్లో తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. శుక్రవారం టౌన్ లో కూలీలను తరలిస్తున్న గూడ్స్ వాహనాలను పట్టుకుని వారికి అవగాహన కల్పించి ఆర్టీవోకు అప్పగించడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రవాణా చట్ట ప్రకారం గూడ్స్ వాహనాలు కేవలం సరుకుల రవాణా కోసమే ఉపయోగించాలి వాటిలో వ్యక్తులను, కూలీలను, చిన్నపిల్లలను రవాణా చేయడం నేరమని తెలిపారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణించడం వల్ల తీవ్ర ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ ఉంటాయని తెలిపారు. వాహనదారులు, డ్రైవర్లు గూడ్స్ వాహనాల్లో వ్యక్తులను తీసుకెళ్లినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత వాహనం పై చర్యలు తీసుకొని వానాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ ప్రాణాలను ముప్పుగా మారే ఈ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుసరించ రాదని కోరారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు గౌరవించి సురక్షిత రవాణా కోసం బస్సులు, ఆటోలు, టాక్సీల వంటివి వాడాలి అని మీ ప్రాణాలు మీ చేతిలో ఉన్నాయని గుర్తుంచుకొని ప్రయాణం చేయాలని ఎస్సై తెలిపారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీస్ సిబ్బంది


# శ్రీ కురుమూర్తి బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

**ప్రధాన ఆలయాలకు రంగులద్దుతున్న కార్మికులు**

**చిన్న చింతకుంట, అక్టోబరు 10 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామ సమీపంలోని దేవరగట్టులోని కాంచన గుహలో తిరుమల వెంకటేశ్వరుడి ప్రతిరూపంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 22 నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు స్వామివారి ప్రధానాలయాలు రంగులద్ది ముస్తాబు చేస్తున్నారు. స్వామి వారి ప్రధాన ఆలయం తో పాటు ఉద్దాల మండపం, చెన్నకేశవ స్వామి ఆలయం, ప్రధాన మెట్లు, రాజగోపురం, స్వామివారి పుష్కరిణిలకు కార్మికులు రంగులు వేస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టాలైన 26న స్వామివారి అలంకార ఉత్సవం, 28న ఉద్దాల మహోత్సవాలకు లక్షలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మరో మారు శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయం ప్రాంగణంలో ఉత్సవాలు ఏర్పాట్లపై ఉన్నత స్థాయి అధికారుల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. స్వామివారి దర్శనానంతరం భక్తులు దిగుడుమెట్లు పై దాతల సహకారంతో రేకుల షెడ్డు నిర్మాణాలు చేపడుతున్నారు. బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు సౌకర్యాలను చేపట్టడంలో అధికారులు నిమగ్నమయ్యారు.



దిగుడుమెట్ల పై రేకుల షెడ్డు నిర్మాణం చేస్తున్న దృశ్యం



స్వామి వారి ప్రధాన ఆలయ శిఖరానికి రంగులు వేస్తున్న దృశ్యం

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ఆత్మకూర్ అక్టోబర్ 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో ఉన్న పేదలకు ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తూ ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తుందని మక్తల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ అన్నారు. శుక్రవారం రోజు మండలంలోని దేవరపల్లి గ్రామానికి చెందిన పలువురికి మంజూరైనటువంటి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు పంపిణీ చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పేదవాడికి ఆసుపత్రిలో వైద్యం అందించాలంటే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు సమయానికి రాకపోవడం చేత పలువురు ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి పేద ప్రజలకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూనే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను యుద్ధ ప్రాతిపదికన అందజేస్తున్నట్లుగా ఆయన తెలిపారు . మక్తల్ నియోజకవర్గం లో ఇప్పటికే వందలాది మందికి ఆరోగ్యపరంగా ఆదుకోవడమే కాకుండా చెక్కులను పంపిణీ చేస్తూ పలువురి ప్రాణాలను కాపాడిన ఘనత రాష్ట్ర మంత్రి వాకిడి శ్రీహరికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమాంజనేయులు, దేవరపల్లి కురుమన్న, వెంకటేష్ రాములు తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న తులసి రాజు యాదవ్

# ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు మెరుగుపర్చాలి : డాక్టర్ వంశీకృష్ణ

**వీపనగండ్ల అక్టోబర్ 10, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు మెరుగుపరచాలని దీదీవీ ఆశా డే సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం నాడు పి హెచ్ సి వీపనగండ్ల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు పల్లె దావకాన డాక్టర్లు ఆయుష్ తదితర వైద్య బృందం సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యముగా గర్భవతుల నమోదు మరియు ఆసుపత్రి ప్రసవాలు మెరుగుపర్చాలని, ప్రత్యేకించి ఆశలకి, ఆసుపత్రి సిబ్బందికి మరియు ఆయుష్ ( పల్లె దవాఖాన) డాక్టర్లకు, సుపర్వైజర్స్ కి సూచనలిచ్చారు. టార్గెట్ లు సకాలంలో పూర్తిచేయాలని, అదేవిధంగా సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ మందులు వారికి అందుబాటులో ఉంచాలని సూచించారు. ముఖ్యంగా ఆశా వర్కర్లు మీ ఏరియాకు సంబంధించిన ఎమర్జెన్సీ సమయంలో అప్రమత్తంగా ఉండి చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించి మెరుగైనచికిత్స అందించాలన్నారు. అదేవిధంగా ఫ్రైడే డ్రైడే తప్పక చేయాలని వివరించారు, ఆయుష్‌డాక్టర్స్ హేమవర్ధన్, శ్వేత, కరుణశ్రీ, భాగ్యశ్రీ గార్లు, కవిత, కేశవులు , కమలమ్మ విజయకుమారి , వైద్య సిబ్బంది లు పాల్గొన్నారు.



వైద్య సిబ్బంది సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వంశీకృష్ణ

# బీసీల 42శాతం రిజర్వేషన్ డ్రామా ఆడిన కాంగ్రెస్

**-అమలు కానీ జీఓ తెచ్చి బీసీలను మోసం చేసిన కాంగ్రెస్,, - భూత్పూర్‌లో మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేతలు**

**భూత్పూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** బీసీల రిజర్వేషన్‌పై రాజ్యాంగ నిబద్ధతను పాటించకుండా అమలుకాని జీఓను తెచ్చి రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని భూత్పూర్ బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి తూము శ్రీనివాస రెడ్డిలతో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, మనెమోని సత్యనారాయణ, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మేకల సత్యనారాయణ, మొహ్మద్ సాధిక్ తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చ కుండా హడాహుడిగా సీఎం రేవంత్‌రెడ్డి స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తామని, అమలు కాని జీఓను తెచ్చి బీసీలను మోసం చేసి డ్రామాలాడారని విమర్శించారు. యాభైశాతానికి మించి రిజర్వేషన్లు అమలుకావని తెలిసి బీసిలను నమ్మించి తెలంగాణ కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఆడుతున్నది డ్రామా అని అందరికి తెలుసని, బీఆర్ఎస్, బీజేపీలు అడ్డుకుంటున్నాయని కాంగ్రెస్ పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇకనైనా కాంగ్రెస్ కల్లబొల్లిమాటలకు స్వస్తిచెప్పి అమలయ్యే పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తే బావుంటుందని హితవు చెప్పారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్, మొహ్మద్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుల

# మూలమల్ల మీదుగా బస్సులు నడపాలంటూ గ్రామస్తుల రాస్తారోకో

**ఆత్మకూర్ అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో గద్వాల నుంచి వచ్చే ప్రతి బస్సు తమ గ్రామం మీదుగా నడపాలంటూ గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం రోజు మూలమల్ల గ్రామంలో రాస్తారోకో నిర్వహించారు. గత కొన్ని రోజులుగా తమ గ్రామం మీదగా బస్సు నడపాలంటూ అటు ప్రజాప్రతినిధులకు ఇటు ప్రభుత్వం అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ప్రస్తుతం మాత్రం ఆత్మకూరు నుండి గద్వాల్‌కు వెళ్లాల్సిన బస్సులు మస్తీపురం గ్రామం వద్ద రోడ్డు పనులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం మూలమల్ల మీదుగా వెళుతున్నాయని అలా కాకుండా ప్రతినిత్యం గద్వాల్ నుండి ఆత్మకూరు వరకు నడిచే బస్సులను తమ గ్రామం మీద గానే నడపాలంటూ బస్సులను నిలిపివేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మూలమల్ల మీదుగా బస్సులు నడిపేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. గ్రామస్తులకు ఆత్మకూరు ఎస్సై నరేష్ కుమార్ సర్ది చెప్పి ఆర్టీసీ అధికారులకు విషయాన్ని తెలియపరుస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన అన్ని పార్టీల నాయకులు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




బస్సులు నిలిపివేసి రాస్తారోకో నిర్వహిస్తున్న గ్రామస్తులు

# భూత్పూర్ బీసీ కాలనీలో మున్సిపాలిటీ డ్రైడే

**-కమిషనర్ ఆధ్వర్యంలో పరిశుభ్రతా చర్యలు చేపట్టిన సిబ్బంది**

**భూత్పూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ ప్రతీవారం శుక్రవారం చేపడుతున్న ఫ్రైడే డ్రైడేను పట్టణంలోని తొమ్మిదోవార్డు బీసీకాలనీలో మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ సానిటేషన్, పబ్లిక్ హెల్త్‌శాఖ ఉద్యోగులు, సిబ్బంధి విజయ వంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో ఉన్న చెత్తాచెదారాలను తొలగించడంతో పాటు గుబురు ముళ్లమొక్కలు, పిచ్చి మొక్కలను తొలగించారు. రోడ్డుపై నిలిచిన మురుగునీటిపై డిడిటీ స్ప్రే చేయించారు. వీధుల గుండా బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. ఆయా ఇళ్ల యజమాను లతో మాట్లాడి డ్రైన్ వాటర్ బయటకు వెళ్లకుండా అండర్‌గ్రౌండ్ పైప్‌లేన్ వేసుకోవాలని సూచించారు. పంచవటీ రోడ్, ప్రభుత్వ గర్ల్స్ ఉర్దూ మీడియం స్కూల్, ఠాగూర్ మెమోరియల్ స్కూల్ రోడ్లపై పరిశుభ్రతా చర్యలు చేపడుతున్నారు. కమిషనర్ నూరుల్ నజీబ్ మైక్‌ద్వారా అనౌన్స్ చేస్తూ తన సిబ్బంధిని అలర్ట్ చేస్తూ పరిశుభ్రతా చర్యలు, శుభ్రతా కార్యక్రమాలను దగ్గరుండి చేయించారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ అండ్ సూపరిన్‌టెండెంట్ నర్సింహులు, స్వచ్ఛ్ సర్వేక్షన్ ఇంచార్జీ శివప్రసాద్‌మున్సిపల్ ఉద్యోగులు రాజశేఖర్, తో పాటు టీఎల్ ఎఫ్ సువర్ణ, ఆర్పీలు విజయలక్ష్మి, ధనలక్ష్మి, పావని, శోభ, వసంత, జరీనా, సరస్వతీ, అమృత, బాలస్వామిలతో పాటు పీహెచ్‌సీ ఎఎన్‌ఎంలు లలిత వెంకట్ నర్సమ్మ ఆశా వర్కర్లు యాదమ్మ, స్వప్న, ఉష, హంస ఇతర మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంధి, బిల్ కలెక్టర్ చీపుర్ల శ్రీను పాల్గొన్నారు.



బీసీ కాలనీలో ముళ్లపొదలు,
డ్రైన్‌ను శుభ్రం చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది



ఠాగూర్ మెమోరియల్ స్కూల్ వద్ద డ్రైడే నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది



మహిళకు శస్త్ర చికిత్స చేస్తున్న వైద్యులు

## అరుదైన శాస్త్ర చికిత్స..

**మహిళ గర్భం నుండి క్యాన్సర్ కణతి తొలిగింపు**

**నారాయణపేట టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలానికి చెందిన హాలిమ బేగం (42) గత సంవత్సరం నుండి కడుపు నొప్పితో బాధపడుతూ నారాయణ పేట్ గీత మల్టి స్పెషాలిటి వైద్యులను సంప్రదించారు. శుక్రవారం మహబూబ్ నగర్‌కు చెందిన ప్రఖ్యాత క్యాన్సర్ శాస్త్ర చికిత్స నిపుణులు రాజ్ కుమార్, ప్రముఖ శాస్త్ర చికిత్స నిపుణులు విశ్వనాథ్, డా. గీత నీలవర్ణ స్త్రీ వైద్యనిపుణురాలు కొండలమ్మ వైద్యబృందం అతి తక్కువ ఖర్చుతో నిరుపేద మహిళకు అరుదైన శస్త్ర చికిత్స తో ఆ మహిళ గర్భం నుండి క్యాన్సర్ కణితి తొలగించారు. హాలిమ బేగం కుటుంబ సభ్యులు వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భౌతిక కాయానికి నివాళులర్పించిన నాయకులు

**ఇటిక్యాల అక్టోబర్ 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సాసనూలు గ్రామ మాజీ సర్పంచ్ మల్లన్న తల్లి సవరమ్మ దువాసి పల్లిలో అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న షేక్ పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి. మాజీ ఎంపిటిసి నాగ బలిమి వారి ఇంటికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించారు. అంతేకాక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పోతురాజు సోమనాద్రి. నర్సిరెడ్డి ఆయా పార్టీల నాయకులు గ్రామ ప్రజలు భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మల్లన్నను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.


## నూతన ఎస్బిఐ బ్యాంకు సర్వీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**దామరగిద్ద, అక్టోబరు 10 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల పరిధిలోని మొగల్ మద్క గ్రామంలో ఎస్బిఐ బ్యాంకు నూతన బ్రాంచ్ యొక్క సర్వీసెస్ ను ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నూతన బ్యాంక్ సర్వీసులు అందుబాటులోకి రావడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవిత నైపుణ్యాలు నేర్పే మండల కార్యక్రమం

**ఊట్కూర్, అక్టోబరు 10 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కే. మాధవి ఉల్లాస్ పథకం యొక్క ముఖ్య ఉద్దేశాలను వివరించారు. ఉల్లాస్ అనేది 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాసులకు అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం మరియు జీవన నైపుణ్యాలు నేర్పడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన కేంద్ర ప్రాయోజిత పథకం. మండల విద్యాధికారి ఈ కార్యక్రమం ద్వారా నిరక్షరాసులకు ఉల్లాస్ (అందరికి జీవితకాల అభ్యాసం) పథకం గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్‌పిఎస్ వెంకట్రాములు, ఎపిఎం వనితకుమారి, ఇతర పాఠశాల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు భీమన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ కపట ప్రేమ బహిర్గతం



మాట్లాడుతున్న మాజీ ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కర్

**ఊట్కూర్, అక్టోబరు 10 ప్రభాతవార్త :** స్థానిక ఊట్కూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో జిల్లా మాజీ ప్రధానకార్యదర్శి ఎం. భాస్కర్ మాట్లాడుతూ 42 బీసీ రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ బీజేపీపై అగాధ వ్యాఖ్యలు చేస్తున్న కపట ప్రేమను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మంత్రి వాకిటి శ్రీహరి నియోజకవర్గంలో ఎక్కడా ఎన్నికల సమావేశాలు నిర్వహించకుండా నటన చేస్తున్నారు అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 హామీలను తక్షణం నెరవేర్చకపోతే, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ పత్రిక సమావేశంలో వాణిజ్య సెల్ కన్వీనర్ కృష్ణయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షులు జి.రమేష్, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి కే.గోపాల్, బీజేపీ ప్రధాన నాయకులు పాల్గొన్నారు.

## సమాచారం పొందడం పౌరుడి బాధ్యత

**గద్వాల అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ప్రభుత్వ పరంగా ఉండే ప్రతి సమాచారాన్ని పౌరులు పొందవచ్చని రికార్డులను తనిఖీ చేసే హక్కు ఉంటుందని అలాగే సమాచారం కోసం ఇంగ్లీషు, హిందీ లేదా తెలుగు భాషలో నిర్ణత రుసుముతో పాటు సమాచారం కోసం పౌరులు దరఖాస్తులు చేసుకోవచ్చని తాహ సిల్దార్ వీరభద్రప్ప వివరించారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాల సందర్భంగా శుక్రవారం తాహ సిల్దార్ వీరభద్రప్ప. డిప్యూటీ తాహసిల్దార్ నందిని. ఎస్సై రవి. గ్రామ పాలన అధికారులు. హాయ్ అయా శాఖల అధికారులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు వీరభద్రప్ప మాట్లాడుతూ.. పౌరులు వారికి కావలసిన సమాచారం అడిగినప్పుడు నిబంధనల ప్రకారం ఇవ్వడం అధికారుల బాధ్యతగా ఉంటుందని అంతేకాక ప్రభుత్వంలోని ఆయా శాఖల నుంచి తమకు కావలసిన సమాచారం పొందడం పౌరుల హక్కుగా ఉంటుందన్నారు. అడిగిన సమాచారం ఆయా శాఖల అధికారులు ఇవ్వకుండా ఉంటే దరఖాస్తుదారులు పై అధికారుల వద్దకు అప్పీల్ కు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. అలాగే కావలసిన సమాచారాన్ని కావాలంటే నిర్దేశించిన ప్రకారం రుసుము చెల్లించి అలాగే వాటి పత్రాల కు సంబంధించిన జిరాక్స్ కాపీలు పొందాలంటే అదనంగా ప్రతి పేజీ కి సంబంధించి డబ్బులు చెల్లించాల్సిన అవసరం ఉంటుందన్నారు. దరఖాస్తుదారుడు అడిగిన సమాచారం దొరకని పక్షంలో అధికారులు ఆ విషయాన్ని కూడా దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలుపాల్సిన అవసరం ఉంటుందన్నారు. సమాచార హక్కు చట్టంపై గ్రామాలలో ని ప్రజలు అవగాహన పెంచుకొని ప్రభుత్వపరంగా కావాల్సిన సమాచారం పొందవచ్చని వివరించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టంపై అధికారులు ప్రతిజ్ఞ చేశారు..ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. మనోహర్. సూపర్ డెంట్ జయరాములు. గ్రామ పాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు...



సమాచార హక్కు చట్టంపై సమావేశంలో పాల్గొన్న అధికారులు

## కాంగ్రెస్ కుటిలనీతి బయట పడింది

**అఖిల భారత యాదవ సభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీర్ యాదవ్**

**నారాయణపేట టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త :** బిసిల 42శాతం రిజర్వేషన్లు కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ కుటిల నీతి బయట పడిందని అఖిల భారత యాదవ సభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీర్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కపట ప్రేమ వలకబోస్తు 42శాతం బిసి రిజర్వేషన్ల పేరుతో బిసిలను మోసం చేసిందన్నారు. బిసి రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి చిత్తశుద్ది లేదని జిఒ 9ని కోర్టు కొట్టి వేయడంతో మరోసారి మోసం బయట పడిందని అన్నారు. నిజంగా బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని చిత్తశుద్ది ఉంటే పకడ్బందీగా ప్రకటించాల్సిందని అన్నారు. అసెంబ్లీ తీర్మానం చేసి గవర్నర్‌కు పంపిన బిల్లుపై గడువు ముగియకుండా గవర్నర్ నిర్ణయం కోసం ఎదురు చూడకుండా 42 శాతం బిసి రిజర్వేషన్లను ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. అంతేకాకుండా కులగణన వివరాలు కోర్టులో ప్రవేశ పెట్టకపోవడం మోసమేనని అన్నారు. ఈ విషయంపై ఎవరైనా కోర్టుకు వెళ్తారన్నారు. జిఒను కోర్టు కొట్టివేస్తే నెపాన్ని ఇతరులపై నెట్టాలనే కాంగ్రెస్ కుట్ర స్పష్టంగా కనిపిస్తుంద న్నారు. సిఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు, మోసాలతో పదవిని కాపాడుకుంటున్నారు అని విమర్శించారు. బిసిల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. బిజెపి 42 శాతం రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు ఇచ్చిందని అన్నారు.కేవలం కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ బండారం బయట పడడంతో నెపాన్ని బిజెపి, బిఆర్ఎస్‌ల పై నెడుతున్నారని మండిపడ్డారు. హామీలు విస్మరించి బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రజలు కాంగ్రెస్ కుటిల రాజకీయాలను గుర్తించి బుద్ది చెప్పాలని కోరారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసనలు విజయవంతం చేద్దాం

**నారాయణపేట టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త :** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి మీద జరిగిన దాడిని నిరసిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఎం ఎస్‌పి జిల్లా అధ్యక్షుడు గుడిసె వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు రవి,హనుమంతు అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఎంఆర్‌పి ఎస్,ఎంఎస్‌పి, విహెచ్‌పిఎస్ ఎంఈఎఫ్ అనుబంధ జిల్లా సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ సామాజిక ఉద్యమాల పితామహుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి మీద జరిగిన దాడిని నిరసిస్తూ చేపట్టాల్సిన ఉద్యమ కార్యచరణను క్షేత్రస్థాయిలో అమలు చేయడం శాంతియుతంగా నిరసన ర్యాలీ ప్రదర్శన కార్యక్రమాలను విజయవంతం చేయాలని చర్చించారు. ఏ పార్టీ లో ఉన్నా ఏ సంఘంలో ఉన్నా మన దళిత న్యాయవాది సుప్రీంకోర్టు జస్టిస్ వారి పై జరిగిన దాడిని ఖండిస్తూ ప్రజా సంఘాల నాయకులు ప్రతినిధులు అందరు కూడా13 న సోమవారం రోజు నల్ల జెండాల నిరసన ప్రదర్శనలు చేపట్టాలి. అలాగే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వాలని పిలుపునిచ్చారు. వివిధ ప్రజాసంఘాల నాయకులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతు, జ్ఞాన ప్రకాష్, బోడి తేజ, ల్యాబ్ నరసింహ, పుత్ర సేన చిన్నయ్య, అశోక్, రంగ కృష్ణ, బాలరాజు, అంజి తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదానం

**ఆశ్రమంలో అన్నదానం చేసిన బిజెపి మండల అధ్యక్షులు ఆనంద్**

**రాజాపూర్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** తన జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం, వీధి దీపాలు ఏర్పాటుచేసి పలువురి మన్ననలు పొందారు భారతీయ జనతా పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కాటేపాగ ఆనంద్.శుక్రవారం తన జన్మదిన మహోత్సవం సందర్భంగా జడ్చర్ల పట్టణ శివారులోని శ్రీ సత్తేశ్వర సేవా వృద్ధాశ్రమంలో, అలాగే గొల్లపల్లి లలితాంబిక తపోవనంలో నిత్య అన్నదానంలో పాల్గొంచుకున్నారు. అంతకుముందు రాజాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో గల పోచమ్మ ఆలయం వద్ద కంప చెట్లను తొలగించి మూడు వీధి దీపాలను ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం పట్ల పలువురు కాటేపాగ ఆనంద్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వనపర్తి నర్సింలు, మండల జనరల్ సెక్రెటరీ తక్కినపల్లి రాజు, జనరల్ సెక్రెటరీ గంగాధర్ గౌడ్, బాలా గౌడ్, ఉదయ్ గౌడ్, అరుణ్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

**రాజాపూర్ అక్టోబరు 10 ప్రభాతవార్త :** క్షణికావేశంలో నియంత్రణ కోల్పోయి రైలు క్రిందపడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. షాద్‌నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డి.మల్లేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన గూని యాదయ్య తండ్రి రామయ్య అనే వ్యక్తి భార్యతో గొడవపడి క్షణికావేశంలో శుక్రవారం రాజపూర్ మండలకేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడు యాదయ్యకు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలవల్ల కుటుంబాలు వీధిన పడాల్సిన పరిస్థితి వస్తోంది.క్షణికావేశంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు, కళాజాత బృందాలు పలు సందర్భాల్లో ప్రజల్లో అవగాహన కల్పిస్తూనే వస్తున్నారు.అయినా ప్రజల్లో మార్పు రావడం లేదు. మహబూబ్ నగర్ స్టేషన్ మాస్టర్ ప్రశాంత్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు షాద్‌నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్వర్ తెలిపారు.


రైలు పట్టాలపై పడి ఆత్మహత్య చేసుకున్న గూని యాదయ్య

## హజ్ యాత్రికుడికి సన్మానం

**భూత్పూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే మక్కా హజ్ ఉమ్రా యాత్రకు బయలు దేరుతున్న భూత్పూర్‌కు చెందిన రిటైర్ట్ పోలీస్ ఎస్సై మొహ్మద్ సాధిక్‌ను శుక్రవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని ఉమ్మడి మజీద్‌ల కమిటీ సభ్యులు,పట్టణ ముస్లిం మత పెద్దలు పూల మాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు.కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బాబా షర్ఫొద్దిన్,మొహ్మద్ ఆహ్మద్ లతో పాటు సభ్యులు మొహ్మద్ ఖాసిం,ఖురేషి,మొహ్మద్ జహంగీర్,మొహ్మద్ యాసిన్,అబ్దుల్ నయీం,అబ్దుల్ ఖాదర్,రఫివుల్లా,జహంగీర్, ఇబ్రహీం,ఇమాం షరీఫ్,అమీరొద్దిన్,జమీర్,ఖాదర్ ఖురేషి,హాజీ ముస్తాఫా,మండల కోఆప్షన్ మాజీ సభ్యుడు మొహ్మద్ ఖదీర్ పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా బోధించాలి

**కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి**

**జింకలపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**గద్వాల అక్టోబర్ 10, ప్రభాతావర్త ;** విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు వారిలో నైపుణ్యాలు పెంపొందేల ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. ఇటిక్యాల మండలం లోని ఎర్రవల్లిలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులతో పాఠాలు చదివించి ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు పాఠాలు అర్థం చేసుకొని ప్రతిభ చాటేలా కృషి చేయాలని సూచించారు. దసరా సెలవులు ముగిసినప్పటికీ విద్యార్థులు పూర్తిస్థాయిలో విద్యాలయానికి రాకపోవడమేమిటిని హాజరు శాతం పెరగాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కంప్యూటర్లు మంజూరైనప్పటికీ తరగతులు నిర్వహించకపోవడం ఏమిటి అని కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వర్ణలతను అడిగారు. జిల్లాలో ఉన్న అన్ని కేజీబీవీలలో విద్యార్థినిలకు కంప్యూటర్ తరగతులు నిర్వహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని సెక్టోరియల్ అధికారి హంపయ్యను ఆదేశించారు. జిల్లాలోని అన్ని విద్యాలయాల్లో విద్యార్థులకు చక్కగా బోధన అందజేస్తే మంచి ఫలితాలు వస్తాయని డీఈవో విజయలక్ష్మికి సూచించారు. అనంతరం స్టోర్ రూమ్ లో సరుకులను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలన్నారు. వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. కేజీబీవీ పరిసరాల్లో పలు సమస్యలను అక్కడి ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. విద్యాలయం చుట్టూ పూర్తిస్థాయిలో ప్రహరీ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ పటాలములో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పలువురు విద్యార్థులతో పాఠాలు చదివించి, పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.


కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జింకలపల్లిలో ఇండ్ల నిర్మాణాల పరిశీలన..**

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మించుకునేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం ఎర్రవల్లి మండలం జింకలపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్ పరిశీలించారు. గ్రామంలో మొత్తం 26 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనప్పటికీ 8 మంది లబ్ధిదారులు మాత్రమే నిర్మాణాలు చేపట్టారని, మిగతా వాళ్లు కూడా నిర్మించుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఇసుక కొరత కారణంగా నిర్మాణం ఆలస్యం అవుతుందని పలువురు లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇసుక కొరత లేకుండా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జిల్లాలో సకాలంలో పూర్తయి రాష్ట్రంలోనే ముందంజలో ఉండేలా చూడాలని అధికారులను కోరారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ సయ్యద్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి శారద, మార్కెట్ యార్డు డైరెక్టర్ రుక్మానందరెడ్డి. నాయకులు భాస్కర్ రెడ్డి. మాజీ సర్పంచ్ ఈ దన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

# అబద్ధాలు మోసాలకు కేర్ ఆఫ్ కాంగ్రెస్

**కాంగ్రెస్ మూల్యం చెల్లించుకోక తప్పదు**

**హైడ్రా లింక్‌తో జూబ్లీ హిల్స్ పోటీకి ఎంఐఎం దూరం**

**ఎవరితో కలవాల్సిన అవసరం బిజెపికి లేదు**

**బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ**

**నారాయణపేట టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త :** అబద్ధాలు, మోసాలకు కేర్ ఆఫ్ కాంగ్రెస్ అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ కాంగ్రెస్ పై విరుచుకు పడ్డారు. శుక్రవారం నారాయణపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్, కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, మీడియా ఇంఛార్జి కిరణ్ దగే, జేపీసీ వెంకటయ్య తో కలిసి మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడం అబద్ధాలు చెప్పడం కాంగ్రెస్ పార్టీ నైజం అని అన్నారు. ఇప్పుడు కపట ప్రేమ వలకబోస్తు 42శాతం బిసి రిజర్వేషన్ల పేరుతో బిసిలను మోసం చేసిందని అన్నారు. బిసి రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి చిత్తశుద్ది లేదని జిఒ 9ని కోర్టు కొట్టి వేయడంతో మరోసారి మోసం బయట పడిందని అన్నారు. నిజంగా బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని చిత్తశుద్ది ఉంటే పకడ్బందీగా ప్రకటించాలదిందని అన్నారు. అసెంబ్లీ తీర్మానం చేసి గవర్నర్ కు పంపిన బిల్లుపై గడువు ముగియకుండా గవర్నర్ నిర్ణయం కోసం ఎదురు చూడకుండా 42 శాతం బిసి రిజర్వేషన్లను ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. ఎలాగో ఎవరైనా కోర్టుకు వెళతారు జిఒను కోర్టు కొట్టివేస్తే నెపాన్ని ఇతరులపై నెట్టాలనే కాంగ్రెస్ కుట్ర స్పష్టంగా కనిపిస్తుందన్నారు.సి ఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మోసాలతో పదవిని కాపాడుకుంటున్నారు అని విమర్శించారు.బిసిల పట్ల ఎలాంటి చిత్తశుద్ది లేదని అన్నారు.బిజెపి 42 శాతం రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు ఇచ్చిందని అన్నారు. కేవలం కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ బండారం బయట పడడంతో నెపాన్ని బిజెపి, బిఆర్ఎస్‌లపై నెడుతున్నారు అని మండిపడ్డారు. కానీ బిజెపికి ఎవరితో కలవాల్సిన అవసరం లేదు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కలిసి బిసిలను మోసం చేశాయని అన్నారు. అంతే కాకుండా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం పోటీ చేయక పోవడంలో రెండు పార్టీల మధ్య ఉన్న ఫెవికాల్ బందం ప్రజలు గుర్తిస్తున్నారు అని అన్నారు. ఎంఐఎం హైడ్రా భయంతో పోటీ చేయడం లేదని విమర్శించారు.కానీ హామీలు విస్మరించి బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రజలు కాంగ్రెస్ కుటిల రాజకీయాలను గుర్తించి బుద్ది చెప్పాలని కోరారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

# బీసీలకు ద్రోహం చేస్తే ఎవరినైనా వదిలి పెట్టం

**బిజినేపల్లి,అక్టోబరు10 ప్రభాతవార్త:** బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూస్తే వారు ఎంతటివారైనా సహించేది లేదని బడుగు బలహీన వర్గాల రాష్ట్ర నాయకులు మంగి విజయ్ అన్నారు. మండల కేంద్రంలో పూలే అంబేద్కర్ విగ్రహాల ముందు బడుగు బలహీన వర్గాల ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన తెలిపారు. మంగి విజయ్ మాట్లాడుతూ బీసీల పక్షాన ధర్మం న్యాయం ఉన్నదనీ హైకోర్టులో,సుప్రీంకోర్టులో బీసీలకు న్యాయం జరుగుతుందని విశ్వాసం తమకుందన్నారు.కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్‌లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించినప్పుడు, రాష్ట్రంలో కులగన చేసినప్పుడు, అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్టం చేసినప్పుడు గాని ఎప్పుడూ నోరు ఎత్తని కొందరు అగ్ర వర్ణాల వారు కోర్టులో కేసులు వేయడం తగదన్నారు. 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ జీవోను విడుదల చేయగానే రాత్రికి రాత్రే కోర్టులను వేదికగా చేసుకొని బీసీలకు అన్యాయం తలపెట్టాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లు పెంచడం మూలంగా తెలంగాణ రాష్ట్రంలో ఏ సామాజిక వర్గానికి నష్టం లేనప్పటికీ బీసీ రిజర్వేషన్లను ఎలాగైనా అడ్డుకొని తీరాలని తెరవెనుక ఎంతోమంది అగ్రకుల శక్తులు కుటీల ప్రయత్నాలు మొదలు పెట్టారని, రిజర్వేషన్లకు గండిగొట్టి బీసీలను రాజకీయంగా అణిచివేయాలని పథకం పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. దశాబ్దాల సంవత్సరాల తర్వాత న్యాయబద్ధంగా బీసీలకు రావాల్సిన హక్కులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.బీసీలకు ద్రోహం చేస్తే ఎవరినైనా వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు.అగ్రవర్ణాలకు కల్పించిన ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను బీసీలు ఎప్పుడు వ్యతిరేకించలేదని గుర్తు చేశారు.కొన్నినెలలుగా కాలయాపన చేసి బీసీ సమాజాన్ని నమ్మిస్తూ, బురిడీ కొట్టిస్తూ వస్తున్న అధికార పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందు మరో అధికారిక మోసానికి తెరతీయడం సరికాదన్నారు. అనంతరం బీసీ సంఘాల నేతలతో ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు వెంకట్ స్వామి, రాజేందర్ గౌడ్, సత్యశీలసాగర్, నాగన్న, రఘుబాబు, అజీజ్, తిరుపతయ్య, జహంగీర్, నరేందర్ గౌడ్, కరుణాసాగర్, పూర్ణచంద్ర గౌడ్, వేముల సత్యం, శివ కృష్ణ, చంద్రశేఖర్, నరేష్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న బీసీ నాయకులు

# కనిపించని ఇద్దరు కుమారుల కోసం తల్లి ఆవేదన

**గద్వాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** అలంపూర్ మండలం లింగానవాయి గ్రామానికి చెందిన ( ప్రస్తుత నివాసం హైదరాబాద్) ప్రాంతానికి చెందిన దినసరి కూలీల కుటుంబం ఇప్పుడు తీవ్ర ఆవేదనలో ఉంది. రోజువారీ కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న ఈ దంపతులకు పెద్ద కుమారుడు మణికంఠ (15), చిన్న కుమారుడు అర్జున్(8),ఇద్దరు కుమారులు ఉండేవారు. అయితే ఇటీవలే ఆ పిల్లలు ఇంటి నుండి కనిపించకుండా పోవడంతో ఆ కుటుంబం శోకసముద్రంలో ఉంది .తల్లి సుజాత కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. "నా పిల్లలు ఎక్కడున్నారో తెలియడం లేదు, అని ఊకిరి,బిక్కిరి,అవుతున్నారు.ఎవరికైనా నా బిడ్డలు కనిపిస్తే దయచేసి సమాచారం ఇవ్వండి అని ఆమె వేదన వ్యక్తం చేస్తుంది.పిల్లలు తప్పిపోయిన విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లలో, బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్ల వద్ద వెతికినా ఎలాంటి సమాచారమూ లభించలేదు అని అన్నారు.సామాన్య కుటుంబం అయిన వీరు, జీవనోపాధికి కూలీ పనులు చేస్తూ ఉన్నప్పటికీ ఇప్పుడు అన్ని పనులు పక్కనపెట్టి తమ బిడ్డలను వెతకడానికే బయలుదేరారు.హైదరాబాద్ లో పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు, ప్రజల సహకారం కోరుతున్నారు. "ఎవరికైనా మా పిల్లలు కనిపిస్తే దయచేసి ఈ ఫోన్ నంబర్‌కు 8897401927 సమాచారం ఇవ్వండి" అని తల్లి సుజాత విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ ఘటన తల్లిదండ్రుల హృదయాన్ని ఛిన్నాభిన్నం చేసింది. ప్రతి తల్లి, తండ్రి గుండెల్లో ఈ వేదన నింపుతోంది. పేదరికం, కష్టజీవితంలోనూ తమ పిల్లల కోసం పరితపించే తల్లి ప్రేమకు ఇది నిదర్శనం.



సంతకాల సేకరణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## ఓటు చోరీ పై కాంగ్రెస్ నాయకుల సంతకాల సేకరణ

**దామరగిద్ద, అక్టోబరు 10 ప్రభాతవార్త :** రాహుల్ గాంధీ పిలుపు మేరకు శుక్రవారం దామరగిద్ద మండల పరిధిలోని మొగల్ మడక గ్రామంలో ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటు చోరీ ఆపాలని కేంద్రానికి సంతకం చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని ప్రజలను కోరారు. ఓటు చోరీపై బూతు స్థాయి నుండి డివిజన్ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఇంటింటికి వెళ్లి సంతకాలు సేకరించాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు కోల్పోవడం అంటే సర్వం కోల్పోవడం అని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఓట్ల చోరీకి పాల్పడిందని దీనిపై రాహుల్ గాంధీ అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు బిజెపి తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అణచివేయాలని చూస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆధారిత బీమా పథకం అవసరం

**- సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా**

**ఊట్కూర్,అక్టోబరు10 ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలు, అతి వృష్టి, అనావృష్టి కారణంగా రైతులు భారీ నష్టాలు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతు ఆధారిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా కోరారు. రైతు లేనిదే రాజ్యం లేదని గొప్పలు చెప్పే నాయకులు, అధికారులు గ్రామాలకు వెళ్లి రైతుల కష్టాలు తెలుసుకోవాలని సూచించారు. ఈ ఏడాది అధిక వర్షాల కారణంగా పత్తి పంట పూర్తిగా నష్టపో గా, కంది, వరి పంటలు కూడా తీవ్ర నష్టానికి గురవుతున్నా యని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక బీమా పథకం అమలు చేస్తే రైతులకు నిజమైన అండ అవుతుందని, పంట నష్టపోయిన వారికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఆల్ ఇండియా పోటీలకు పీయూ జట్లు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు10,ప్రభావార్త:** సౌత్ జోన్, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ యోగా టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ యోగ మహిళలు, పురుషుల టీం లను ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసులు తెలిపారు. ఈ ఎంపికలకు ముఖ్య అతిథిగా పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్, రిజిస్టర్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి క్రీడల్లో మంచి నైపుణ్యం పట్టుదలతో విజయం సాధించి యూనివర్సిటీకి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 24 నుండి 28 వరకు సవ్యసా యూనివర్సిటీ బెంగళూరు, వెల్ యూనివర్సిటీ చెన్నైలో జరిగే ఆల్ ఇండియా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు బాలికల విభాగంలో సంగీత, పూజ, అంకిత, లక్ష్మి, సురేఖ, అన్నపూర్ణ పురుషుల విభాగంలో శ్రీనివాస్ ఉదయ్ కుమార్, నరేష్, శివశంకర్, సాయి చరణ్, మరియు సచిన్ ఉన్నారు. కార్యక్రమంలో పాలమూరు ఉమ్మడి జిల్లా యోగ అసోసియేషన్ సెక్రెటరీ ఆర్ బాలరాజయ్య, సెలెక్టర్స్‌గా రజిని, చంద్రకళ గురుప్రసాద్ ఉన్నారు.

# ఈ నెల 14న తెలంగాణ బంద్‌కు పిలుపు

**రాష్ట్ర బంద్‌కు బీసీలంతా పాల్గొని విజయవంతం చేయాలి**

**వనపర్తి, అక్టోబరు 10 ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికల్లో బీసీ 42 రిజర్వేషన్స్ మీద నిన్న హై కోర్ట్ ఇచ్చిన స్టేకు నిరసనగా నేడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో హైదరాబాద్‌లో జరిగిన బీసీ సంఘాల సమావేశంలో ఈనెల 14వ తేదీన రాష్ట్ర బందుకు నిర్ణయం తీసుకున్నారని వనపర్తి జిల్లా కేంద్రంలోని జాతీయ బీసీ సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి అరవింద్ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకుంద నాయుడు విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి అరవిందస్వామి, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ముకుంద నాయుడు మాట్లాడుతూ గురువారం నాడు బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగిన స్టే విషయం చాలా అవమానకరమని ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికలపై స్టే విధించడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి అనివిధించడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి అని ఇది బీసీలకు బాధాకర విషయమే గాక అవమానం కూడా అని దీనికి నిరసనగా రాష్ట్ర బంద్కు బీసీలందరూ కలిసి రావాలని అలాగే బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలిపే అన్ని రాజకీయ పార్టీలు బీసీ సంఘాలు కుల సంఘాలు ప్రజాసంఘాలు అందరూ కలిసి రావాలని బందులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఏదైతే బిసి రిజర్వేషన్ల అంశం గవర్నర్ దగ్గర కేంద్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్లో ఉందో దాన్ని చట్టబద్ధత పొందే వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడానికి వీల్లేదని అఖిలపక్షం బీసీ సంఘాలతో పార్లమెంటు ఢిల్లీ స్థాయిలో రిజర్వేషన్లపై పోరాడి అంతిమంగా ప్రక్రియను పూర్తి చేసి ఎన్నికలు నిర్వహించాలని, అంతవరకూ బీసీ సంఘాలు ఉద్యమం కొనసాగిస్తాయని ఎవరు అడ్డు వచ్చినా బీసీల నుంచి ప్రతిఘటన తప్పదని ప్రతి ఒక్క పార్టీ కార్యాచరణకు మద్దతుగా నిల్వాల్సిందేనని తెలిపారు. జీవో ఇచ్చేది రెడ్డినే జీవోకు అడ్డు వచ్చేది రెడ్డినే అని అధికారంలో ఉండేది ఓసీలు అధికారం అనుభవిస్తూ బీసీలకు తోడుగా ఉంటాం మేము బీసీల పక్షం అని చెప్పడం సిగ్గుచేటు అని బీసీలకే అధికారం ఉంటే మీరు బీసీలకు అండగా ఉండాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. వనపర్తి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా బీసీల పక్షాన నిలుస్తూ బందును సంపూర్ణ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముకుంద నాయుడు, ఉపాధ్యక్షుడు చిట్యాల రాములు, చిన్నంబావి మండలాధ్యక్షుడు రామకృష్ణ, లోకేష్, రవితేజ, భాస్కర్, శీను, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

### ఓటు చోరీతో ప్రజాస్వామ్యాన్ని

## ఖూనీ చేస్తున్నారు : ఎమ్మెల్యే

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఓటర్ల వివరాలను మార్చడం ప్రైవేట్ వ్యక్తులను ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పని అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు చోరీ వ్యతిరేక ఉద్యమానికి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం వార్డ్ స్థాయిలో కాంగ్రెస్ శ్రేణులు ప్రజలను చైతన్యపరచి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం, సరాఫ్ నాగరాజు, బండి వేణుగోపాల్, కోణంగేరి హన్మంతు, ప్రసన్న రెడ్డి, కోట్ల మధుసూదన్ రెడ్డి ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో భారీ వర్షం..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కౌకుంట్ల మండల ఎంపీడీవో శివప్రసాద్, తహసిల్దార్ సుందర్ రాజ్, పంచాయతీ కార్యదర్శి బుచ్చన్న హెచ్చరించారు.

**నీట మునిగిన పంట పొలాలు...**

ఈ భారీ వర్షం కారణంగా కౌకుంట్ల మండల కేంద్రంలో వర్షం వల్ల ఏర్పడిన వరద నీరు, చెరువులు, కుంటలలో చేరి వరద ప్రభావంతో పక్కనే ఉన్న పంట పొలాలు నీట మునిగిపోయాయి. రైతులు ఇప్పటికే నార్లు పోసి నాట్లు వేసేందుకు కూలీలు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. ఈ వర్షం వల్ల వేసిన పత్తి పంట పొలాలు కూడా నీటిలో మునిగాయి. దీంతో ఇప్పటికే నానా బాధలు పడుతున్న రైతులు నీట మునిగిన పంట పొలాలను చూసి ఆందోళన చెందుతున్నారు. పూత దశలో ఉన్న పత్తి పంట వర్షం వల్ల పూత రాలి రైతును నష్టపరిచే విధంగా చేసింది. ఎకరానికి 30 నుంచి 40 వేలు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షం వల్ల పూత దశలో ఉన్న పత్తి పంట రాలి పోవడంతో రైతుకు నష్టం వాటిల్లింది. ప్రభుత్వం అకాల వర్షం వల్ల పత్తి పంట నష్టపోయిన రైతులను గుర్తించి రైతులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని పత్తి పంట సాగు చేస్తున్న కౌకుంట్ల మండల రైతులు కోరుతున్నారు.

## పీర్ల సొమ్మును కాజేసి కటకటాల పాలైన ప్రబుద్ధులు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఒప్పుకున్నారు. తరువాత అతని వద్ద దొంగిలించిన సొత్తును స్వాధీనపరుచుకొని, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన వనపర్తి సీఐ, కృష్ణయ్య, సిసిఎస్ ఎస్సైలు, రామరాజు, జయన్న ,చిన్నంబావి ఎస్సై జగన్ మోహన్, వనపర్తి పట్టణ 2వ ఎస్సై, శశిధర్, క్లూస్టీం ఎస్సై, రవి సాగర్, పోలీసు సిబ్బందిని ఎస్పీ క్యాష్ రివార్డ్ అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. నేరస్తుని నుండి స్వాధీనం చేసుకున్న వెండి ఆభరణాలు, ఇత్తడి పీర్లు 9.310 కిలోల వెండి13.680 కిలోల ఇత్తడిఆల్టో కారు బజాజ్ డిస్కవరీ బైక్ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. విలేకరుల సమావేశంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు. వనపర్తి సిఐ కృష్ణయ్య. చిన్నంబాయి ఎస్సై జగన్మోహన్, సిసిఎస్ ఎస్సైలు, జయన్న, రామరాజు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కోర్టు తీర్పుతో డీలపడ్డ రాజకీయ పార్టీలు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఒక చెంపపెట్టు దెబ్బ అని చెప్పవచ్చు అయితే విభజన మండలంలో 14 ఎంపీటీసీలు ఒక జెడ్పిటిసి కి ఎన్నికలు నిర్వహించడం నికి అధికారులు సంసిద్ధతగా ఉన్నారు దానికి అనుసంధానంగానే రాజకీయ పార్టీలలో వారి వారి యొక్క అభ్యర్థులను నియమించుకోవడం కోసం ముమ్మరంగా కసరత్తు మొదలుపెట్టారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ నియోజక వర్గంలోని ఏడు మండలాలలో ఎవరెవరి అభ్యర్థిత్వలను బలపరచాలని పోలంలో పోటీకి నిలబడుతున్న వ్యక్తుల యొక్క పేర్లను హైదరాబాదులో నిర్వహించినటువంటి సమావేశంలో ఆయన తీసుకోవడం జరిగింది అయితే నియోజకవర్గంలోని ఏడు మండలాలలో పెద్దకొత్తపల్లి జడ్పిటిసి ఎస్సి ఎంపీపీ ఎస్సీ. చిన్నంబావి జడ్పిటిసి ఎస్సి ఎంపీపీ ఎస్సీ కొల్లాపూర్ జెడ్పిటిసి బిసి ఎంపీపీ బీసీ కోడేరు జడ్పిటిసి బీసీ ఎంపీపీ బీసీ పాన్గల్ జడ్పిటిసి బీసీ ఎంపీపీ బీసీ పెంట్లవెల్లి జర్నల్ జడ్పిటిసి జనరల్ ఎంపీపీ జర్నల్ ఈ రకంగా రిజర్వేషన్లు కావడం జరిగింది. ఇందులో ఆశావాహులైన వ్యక్తులు వారు ఊహించినట్లుగా రిజర్వేషన్లు రాకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు ప్రధానంగా పెద్దకొత్తపల్లి కి చెందిన ప్రతాప్ గౌడు జడ్పిటిసి గా పోటీ చేసి బీసీకి గాని జర్నల్ గాని అయితే నాగర్ కర్నూల్ జడ్పీ చైర్మన్ గా కావాలనే ఆశతో ఉన్నట్లు సమాచారం ఆయనతో పాటు చిన్నంబావి మండలానికి చెందిన కళ్యాణ్ రావు జర్నల్ కు వస్తే పోటీ చేయాలి జడ్పిటిసి కి పోటీచేసి వనపర్తి జిల్లా పరిషత్ కు వైస్ చైర్మన్ గా కావాలనే ఆలోచనతో మీరు ఉన్నట్లు తెలిసింది అయితే వారి ఆలోచనలను పటాపంచలు చేస్తూ అక్కడ ఎస్సి కి జడ్పిటిసి రిజర్వేషన్ పరంగా రావడం జరిగింది ఈ రకంగా నియోజకవర్గంలో రిజర్వేషన్ల తో అంచనాలు అంతా తారు మార్ కావడం జరిగింది అయితే ప్రస్తుతము పానగల్ బిసి కావడంతో అక్కడ వాల్మీకి నాయుడు వర్గానికి సంబంధించినటువంటి వారిని నిలబెట్టి వనపర్తి వైస్ చైర్మన్ గా చేయాలని కాంగ్రెస్ పార్టీలో నిర్ణయించుకున్నట్లు తెలిసింది. అదేవిధంగా ప్రతిపక్ష పార్టీ అయినా బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఎన్నికల నామినేషన్లు సమీపరిస్తున్న కొద్ది గత రెండు మూడు రోజుల కిందట నుండి నియోజకవర్గంలో ఎక్కడెక్కడ అభ్యర్థులను నిలబెట్టాలని ఆలోచనతో తిరుగుతున్నాడు ఆయా గ్రామాలలో పర్యటిస్తూ అభ్యర్థుల ఎంపిక చేసుకుంటున్నాడు. ఈ సందర్భంలోనే వీటి అన్నిటిని అంచనాలను తార్మాలు చేస్తూ కోర్టు తీర్పు ఇవ్వడం అందరికీ చెంపపెట్టు లాంటిది జరిగింది అని చెప్పవచ్చు వారు నిరాశలో కూరుకుపోవడం అనేటటువంటిది జరిగింది.

## అన్న మరణ వార్త విని.. కుప్పకూలిన తమ్ముడు

**- నిమిషం వ్యవధిలోనే గుండెపోటుతో మృతి**

**- మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఘటన.. - గ్రామంలో విషాదచాయలు**



**జడ్చర్ల, అక్టోబరు10, ప్రభాతవార్త:** వనపర్తిలో నివాసం ఉంటున్న తన అన్న నరసింహారావు హఠాన్మరణం చెందాడన్న విషయం తెలిసిన వెంటనే మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసం ఉంటున్న తమ్ముడు సురేందర్ రావు గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. వారం రోజుల నుండి అస్వస్థతకు గురై హైదరాబాదులో చికిత్స పొందుతున్న సురేందర్ రావుకు తన అన్న మరణ వార్త విని గుండెపోటుతో చనిపోయాడని బంధువులు బోరున విలపిస్తున్నారు. అన్నదమ్ములిద్దరూ చిన్నప్పటినుండి ఏ పని అయినా కలిసి చేసేవారని కలిసి ఉండే వారని ఒకరికి ఆపద వస్తే మరొకరు విలవిలలాడేవారు అని ఎంతో అన్యోన్యంగా ఉండేవారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అన్నదమ్ముల బంధానికి నిదర్శనంగా ఉండే నరసింహారావు సురేంద్రరావు ఇద్దరు క్షణాల వ్యవధిలో అనంత లోకాలకు వెళ్లిపోవడంతో దేవుడు మరణంలో కూడా అన్నదమ్ముల బంధాన్ని విడదీయలేకపోయాడని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ ఘటనతో ఇటు జడ్చర్లలో అటు వనపర్తి లో నివాసం ఉంటున్న ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొన్నది. ఈ విషయం జడ్చర్ల పట్టణంలో మరణించిన అన్నదమ్ముల స్నేహితులు కాలనీవాసులు జీర్ణించుకోలేక ఆవేదన చెందుతున్నారు.

## కృష్ణ బ్రిడ్జి చెక్ పోస్ట్‌ను పరిశీలించిన సిఐ



వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీస్ బృందం

**కృష్ణ, అక్టోబరు 10 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణ బ్రిడ్జి బార్డర్ చెక్‌పోస్ట్‌ను మక్తల్ సిఐ రామ్‌లాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బందిని ఆయన పర్యవేక్షించారు. వాహనాల భద్రత, ఏర్పాట్లు, తనిఖీ నిర్వహించి, చెక్‌పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం వాహనాలు తనిఖీ నిర్వహించాలన్నారు. వాహనాల నెంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. అనంతరం మక్తల్ సిఐ రామ్‌లాల్, ఎస్ఐ ఎస్ఎం నవీద్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వాహన పత్రాలు, అనుమతులు, ప్రయాణికుల వివరాలను పరిశీలించి, అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించారు. సరిహద్దు ప్రాంతమవుతున్నందున అక్రమ రవాణా, అనధికారిక వస్తువుల కదలికను అరికట్టేందుకు పోలీసులు ఈ తనిఖీలు కొనసాగిస్తున్నారని మీడియాకు తెలిపారు. ప్రజలు పోలీసు తనిఖీలకు సహకరించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలను గమనిస్తే వెంటనే లోకల్ పోలీసులకు సమాచారం అందించాలని సిఐ రామ్‌లాల్ తెలిపారు.

## బాలుర ఉన్నత పాఠశాలలో రోబోటిక్స్ శిక్షణ కార్యక్రమం

**- విద్యార్థుల్లో సృజనాత్మకతకు ప్రేరణ**

**ఊట్కూర్, అక్టోబరు 10 ప్రభాతవార్త :** ఊట్కూర్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు రోబోట్స్ తయారీ, ప్రోగ్రామింగ్, సమస్య పరిష్కరణ నైపుణ్యాలను అభ్యసించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు రోబోట్స్ యొక్క నిర్మాణం, సెన్సార్లు, మోటార్లను ఎలా ఉపయోగించాలో నేర్చుకున్నారు. ప్రాక్టికల్ సెషన్ల ద్వారా వారు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్ (స్టెమ్) రంగాలపై ఆసక్తిని పెంచింది. పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రకమైన శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడమే కాకుండా, భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలకు కూడా మార్గం సుగమం చేస్తాయి.

# వరికి అగ్గి తెగులు గండం

**కంకులు సుడి తిరిగి తెల్లగా మారుతున్న పొలం**

**తాలు గింజలే మిగులుతున్న వైనం**



తెల్లగా మారిపోతున్న వరిపంట



గింజలు రాలి తాలు మిగిలిన దృశ్యం

**నర్వ అక్టోబరు 10 ప్రభాతవార్త:** వేల ఎకరాల్లో వరి పంటను అగ్గి తెగులు నాశనం చేస్తోంది. ఓ వైపు అధిక వర్షాలు కురిసి చేతికొచ్చిన పంటలు నష్టపోతున్న సమయంలో అగ్గి తెగులు రైతులను ముంచేస్తోంది. నారాయణపేట జిల్లా నర్వ మండలం లోని రాయికోడ్ వరి సాగుకు పెట్టింది పేరు. మండల వ్యాప్తంగా యాసంగిలో 12,000 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. పంట చేతికొచ్చే సమయంలో అగ్గి తెగులు సోకి వరి కంకులు తెలుపు రంగులోకి మారి సుడి తిరిగిపోతోంది. అగ్గి తెగులు నివారణకు రైతులు ఎన్ని మందులను వాడినా..తెగులు అదుపులోకి రాకపోగా పంటంతా బూడిదరంగులోకి మారిపోయి కంకులు విరిగి గింజలు నేలరాలుతున్నాయి. ఈ ఏడాది వర్షాలు సకాలంలో రావడంతో, ఖరీఫ్ వరి సమయానుకూలంగా సాగుచేశారు. రైతులు ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో పిలక దశలో ఉంది. ముఖ్యంగా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో చీడపీడలు అధికంగా ఆశించే సమయం. ఇందుకు అనుగుణంగానే వాతావరణం కూడా ఉంది. వరి ఎదుగుతున్న సమయంలో చాలా వరకు రైతులు అధికంగా యూరియాను వేస్తుంటారు. దీంతో చీడపీడలు కూడా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉల్లికోడు, కాండంతొలుపుచుపురుగు, సుడిదోమ ఆశించి నష్టం కలుగజేస్తున్నాయి. ముఖ్యంగా కాండం తొలుచు పురుగు నారుమడి దశ నుంచి పైరు కంకివేసే దశ వరకు ఏ సమయంలో అయినా ఆశించి నష్టం కలుగజేస్తుంది. దీని తల్లి రెక్కలపురుగు గోధుమ రంగులో వుండి రెక్కలపై నల్లని చుక్కలు కలిగి వుంటుంది. ఈ రెక్కల పురుగు ఆకుల చివరి భాగంలో గుడ్లు పెడుతుంది. ఈ గుడ్లపై, తన రెక్కల నూగును కప్పివుంచుతుంది. 59 రోజుల్లో ఈ గుడ్లనుంచి పిల్లపురుగులు బయటకు వచ్చి మొక్కల మొదళ్లకు చేరి లేత కాండాలకు రంధ్రాలుచేసి లోపలి కణజాలాన్ని కొరికి తినేసి తీవ్ర నష్టం కలుగు జేస్తుంది. ఈ పురుగును సకాలంలో నివారించకపోతే 2030 శాతం దిగుబడులను రైతులు నష్టపోవాల్సి వస్తుందంటూ, దీని నివారణకు చేపట్టాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తున్నారు. వేసిన పంటలకు అనుకూలించని వాతావరణం ఉండక పోవడం వలన చాలా చోట్ల కాండం తొలిచే పురుగు, సుడి దోమ, ప్యానికల్ బ్లైట్ (గింజల పైన మచ్చలు) వంటి తెగుళ్ల ఎక్కువగా కనిపిస్తాయి. వీటిని సకాలంలో అరికట్టినట్లైతే అధిక దిగుబడులు పొందేందుకు అవకాశం ఉంటుంది. ఎనిమిది ఎకరాల్లో వరి సాగుచేయగా ఎకరాకు 15 బస్తాలు కూడా పంట వచ్చేలా లేదని రాయికోడ్ గ్రామానికి చెందిన రైతులు డి వెంకటేష్, జి అంజప్ప ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వరి సాగు చేయగా నల్లి తెగులతో కంకులు సుడి తిరిగి పొలాలు ఎండిపోతున్నాయి. తెగులు ఆశించిన తొలి దశలోనే వ్యవసాయాధికారుల సూచన మేరకు మందులు పిచికారి చేసినా..లాభం లేకుండా పోయిందని రైతులు బోరుమన్నాడు. రూ.లక్షలు పెట్టుబడి పెట్టి పంట సాగు చేస్తే గడ్డి పొల్లు మాత్రమే మిగిలుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు...

మండలంలో 12,000 వేల ఎకరాల్లో వరి పంట:నర్వ మండలంలో 12,000 ఎకరాల్లో రైతులు వరి సాగు చేసినట్లు మండల వ్యవసాయాధికారిని అఖిల రెడ్డి తెలిపారు. వరి కంకులన్నీ తెలుపు రంగులోకి మారి సుడి తిరుగుతున్న విషయమై ఆమెను "వార్త" వివరణ కోరగా వాతావరణ మార్పుల వలన, అగ్గి తెగులతోనే పంట దిగుబడి తగ్గుతోందని చెప్పారు. వరికి ఇప్పటి వరకు సోకిన అన్ని తెగుళ్లు మందులతో నశించాయని, నల్లి తెగులు మాత్రం ఎన్ని మందులు వాడినా తగ్గలేదన్నారు. అక్కడక్కడా వరిలో ఈ తెగుళ్ల ఉన్నట్లు వెల్లడించారు.

## గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదు

**సమగ్ర కులగణన నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వం చేసిన నేరమా**

**బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో**

**చట్టం చేయడం రాష్ట్ర ప్రభుత్వం చేసిన పాపమా**

**బీసీల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నదెవరు**

**బీసీలను రాజకీయంగా వాడుకుంటున్నదెవరు**

**బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి**

**బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డా. రాచాల యుగంధర్ గౌడ**



సమావేశంలో మాట్లాడుతున్న
బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డా. రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేరిస్తే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావని, బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డా. రాచాల యుగంధర్ గౌడ్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమగ్ర కులగణన నిర్వహించి, బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేయడం రాష్ట్ర ప్రభుత్వం చేసిన నేరమా..? అని బిజెపి బిఆర్ఎస్ పార్టీలను ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్సు పై ఇప్పటిదాకా గవర్నర్ సంతకం పెట్టకుండా తాత్సారం చేస్తే... విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వం జీఓ జారీ చేసిందన్నారు. బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలన్నీ డ్రామాలాడుతున్నాయని, ఒక పార్టీ మీద ఇంకొక పార్టీ నెపం నెట్టడమే తప్ప బీసీలకు నిజమైన మద్దతు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కింది నుంచి పై కోర్టుల వరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కోర్టులను వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ బిజెపి నేతలు మాత్రం బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించారని, బిజెపి నేతలు రాష్ట్ర గవర్నరును కలిసి ఉంటే గవర్నర్ సానుకూల నిర్ణయం తీసుకునే వారనీ, ఇదేమి చేయకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని బీజేపీ అనడం సిగ్గుచేటన్నారు. బీసీల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నదెవరో బీసీలను రాజకీయంగా వాడుకుంటున్నదెవరో ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర కుల గణన నిర్వహించి బీసీలకు 42 రిజర్వేషన్ కల్పిస్తానంటే బిజెపి, టిఆర్ఎస్ పార్టీ నాయకులకు కడుపు మండుతోందని, ఇకనైనా బిజెపి బిఆర్ఎస్ పార్టీలు డ్రామాలు ఆపి బీసీ రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, పట్టణ అధ్యక్షుడు దేవర శివ, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, శ్రీరంగాపూర్ మండల అద్యక్షుడు ధర్మేంద్ర సాగర్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, నాయకులు కృష్ణ ప్రసాద్, అస్కని రమేష్, యశ్వంత్, చెలిమిల్ల రామన్ గౌడ్, రమేష్, నరేందర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలపై కుట్రలను సహించం

**- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ సాగర్**



నిరసన తెలుపుతున్న బీసీ సంఘం నాయకులు

**మహబూబ్‌నగర్, అక్టోబరు10, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలకు అలాగే 42 రిజర్వేషన్ల జీవో పై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ బీసీ సమాజ్, బీసీ కుల సంఘాలు, ప్రజా సంఘాలు ,విద్యార్థి సంఘాలు, మేధావుల ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ తెలంగాణ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీల 42 శాతం రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి లేకుండా ముందుకు వెళ్లి ఈరోజు స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల జీవో పై హైకోర్టు స్టే విధించే వరకు తీసుకువచ్చిందని అన్నారు. తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెడితే తప్ప చట్టబద్ధత ఉండదని మొదటి నుంచి చెప్తూ ఉన్నామని కాని ఆ విషయంలో అన్ని పార్టీలు బీసీలను మోసం చేసేందుకే ప్రయత్నం చేశాయని అన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ ,బిజెపి, బిఆర్ఎస్ బీసీలను ఓటు బ్యాంకు గానే వాడుకునేందుకే చూస్తున్నారు తప్ప చట్టసభల్లో బీసీ లకు తగు ప్రాతినిధ్యం కల్పించి ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికపరంగా ముందుకు తీసుకు వెళ్దామనే కనీస అవగాహన లేకపోవడం సిగ్గుచేటన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించినట్లుగా 42 రిజర్వేషన్ల తర్వాతనే స్థానిక స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నేను పక్షంలో బీసీలందరూ ఐక్యమత్యంతో మన ఓటు మనకే వేసుకుందాం అని నిదానంతో ముందుకెళ్లి రేపు జనరల్ స్థానాలలో కూడా బీసీలు నిలబెట్టి బీసీల సత్తా చాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగర సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, విశ్రాంత డిఇఓ విజయ్ కుమార్ ,రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, జిల్లా ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డీకే నాయి, రజక సంఘం పాలమూరు అధ్యక్షుడు దుర్గేష్, పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ సాగర్ పాల్గొన్నారు.

## చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

**- బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణ యాదవ్**



మాట్లాడుతున్న కృష్ణాయాదవ్

**జడ్చర్ల, అక్టోబరు10, ప్రభాతవార్త:** చట్ట బద్ధతతో కూడిన 42శాతం రిజర్వేషన్‌ల సాధన కోసం త్వరలోనే ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణ యాదవ్, రజక సంఘము జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్ తెలిపారు. జడ్చర్లలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో జడ్చర్ల నియోజకవర్గంలోని, బీసీ, కుల, ప్రజా సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బీసీలను మోసం చేయడం రేవంత్ రెడ్డికి ఇదే మొదటి సారి కాదని 2018, 2023 అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు 34 స్థానాలు కేటాయిస్తామని ప్రకటించి మోసం చేశారని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ను అమలు చేసే ఉద్దేశం లేకపోవడం వల్లే కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేలేకపోయారని చెల్లని జీవో 9 తెచ్చికోర్టు ఎన్నికలు జరగకుండా స్టే ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య కారణమని బీసీ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు, మంత్రులు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుకై ముఖ్యమంత్రి పై ఒత్తిడి తేవాలని కోరారు . రాష్ట్రవ్యాప్తంగా బీసీలు రిజర్వేషన్ల సాధనకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రజక సంఘం జాతీయ అధ్యక్షుడు నడిమింటి శ్రీనివాస్, బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నరసింహులు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులుసురభి విజయకుమార్, జిల్లా నాయకులు మాచారం శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, శివశంకర్, మండల కార్యదర్శిలు, సురభి రఘు, చెన్నయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం నాయకుల ధర్నా

**మద్దూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త :** మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో శుక్రవారం బీసీ సంఘం నేతలు పాత బస్టాండ్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కామారెడ్డిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని డిక్లరేషన్ చేయడం నేడు తనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్టు ప్రకటించి తన సన్నిహితులతో కోర్టులో కేసులు వేయించడం చాలా విడ్డూరమని విమర్శించారు. భవాని శంకర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం తప్పకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. నెల్లి రాములు మాట్లాడుతూ బీసీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నమ్మించి మోసం చేయడం జరిగిందని విమర్శించారు. పోలీసులు నిరసన కార్యక్రమానికి దగ్గరకు చేరుకుని చట్టానికి లోబడే తమ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నేతలు నర్సింలు, భీంషన్, బసప్ప, సాయిలు, రఘు, వెంకటప్ప, శ్రీనివాస్, మహిపాల్, కుర్మయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.




సన్మానిస్తున్న దృశ్యం

### సత్యేశ్వర ఆశ్రమంలో
## మానసిక ఆరోగ్య దినోత్సవం

**జడ్చర్ల, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మండలం న్యాయ సేవ అధికార సంఘం ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బాదేపల్లిలో శ్రీ సత్యేశ్వర సేవా ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు. అక్కడ ఉన్న మానసికంగా బాధపడుతున్న వారిని పరామర్శించారు. ఈసందర్భంగా సేవాశ్రమమును నిర్వాహకులను అభినందించారు. అవగాహన సదస్సుకి ముఖ్యఅతిథిగా జడ్చర్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ముదస్సిర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఎ మాలిక్ షాకీర్ బార్ ప్రెసిడెంట్, ఆర్ శ్రీనివాసులు గౌడ్, పురుషోత్తం రావు, ఎస్ ప్రశాంత్, ఎస్ రాములు, జి విశ్వేశ్వర్, సాహితి రెడ్డి, శ్రీ సత్యశ్వర సేవా ఆశ్రమ చైర్మన్ చిత్తనూరు ఈశ్వర్, చిత్తనూరు రామకృష్ణ పాల్గొన్నారు.

### నిన్న కురిసిన భారీ వర్షానికి
## పత్తి, వరి పంటలు నేల పాలు

**ధన్వాడ, అక్టోబరు 10 ప్రభాతవార్త :** ధన్వాడ మండలం పాతపల్లి గ్రామంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి రైతుల పొలాలు వరి పత్తి పంటలు నేలమట్టం అయ్యాయి వరి పొలాలు గాలికి కిందపడి పోయాయి. పత్తి వర్షానికి రాలి మొలకలు వచ్చాయి. ధన్వాడ మండల వ్యాప్తంగా కురిసిన వర్షాలకు రైతులు చాలా నష్టపోతున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు జి.కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వై.రాజు, వెంకటస్వామి, వై.నర్సింలు, తిమ్మయ్య, పీకే రాములు, తిరుమలేష్‌లు వెంటనే స్పందించి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

### వయోజన విద్యపై
## మండల స్థాయి శిక్షణ కార్యక్రమం

**దామరగిద్ద, అక్టోబరు 10 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వయో జన విద్యపై మండల్ స్థాయి శిక్షణ కార్యక్రమం మండల విద్యా ధికారి కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభం అయింది. ఆర్పిఎస్ కనకప్ప, బాలరాజ్ శిక్షణ పై అవగాహన కల్పించారు. ఉల్లాస్ ముఖ్య ఉద్దేశం పాఠశాల విద్యావకాశం పొందని 15సంవత్సరా లు, ఆ పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయబడును. అవగాహనతో చదవడం, రాయడం, అంకెలు గుర్తించడం మరి యు కనీస సామర్థ్యాలతో కూడిన లెక్కలు చేయడం. ఉల్లాస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు, ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్య, వృత్తి నైపుణ్యాలు, నిరంతర విద్య కార్యక్రమంలో 8వ తరగతి, ఆపైన చదువుతున్న విద్యార్థులు, పట్టభద్రులు, విశ్రాం త ఉద్యోగులు, తదితర విద్యావంతులు సేవాభావంతో ముందుకు వచ్చి స్వచ్ఛంద బోధకులుగా సామాజిక చైతన్య కేంద్రాలలో బోధిస్తారు. స్వచ్ఛంద బోధకులు, అభ్యాసకులకు అనుకూలమైన సమయంలో బోధన జరుప బడును. ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలలు, పంచాయితీ కార్యాలయాలు, కమ్యూనిటీ భవనా లు, ఉన్నత విద్యా సంస్థలు, ఉపాధ్యాయ శిక్షణా సంస్థలు, అంగన్వాడి కేంద్రాలు, స్థానిక సాంస్కృతిక కేంద్రాలు, లైబ్రరీల వంటివి తదితర అంశాల పై అవగాహనా కల్పించారు. గ్రామం లో ఉన్న విద్యావంతులు స్వచ్ఛందంగా పని చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం సురేష్, ఏపిఎం అంజిల య్య , సిసిలు, వివోఏలు, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, సీఆర్పీలు రాములు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

### గుడేబల్లూరు శివారులో
## శవమై కనిపించిన గొర్రెల కాపరి

**కృష్ణ, అక్టోబరు 10 ప్రభాతవార్త :** కృష్ణ మండలం, గుడేబల్లూరు శివారులో మహిళా మృతదేహం శుక్రవారం మధ్యాహ్నం లభ్యమైంది. వివరాల్లోకి వెళితే మధ్యాహ్నం మూడు గంటల సమయంలో దండు శంకరమ్మ భర్త దండుపాండు (43) కురువ కులస్తురాలు, వృత్తి గొర్రెల కాపరి, సొంతూరు కర్ని. కొంతకాలంగా గూడేబల్లూరులో నివాసం ఉంటున్నారు. రోజులాగే ఆ మహిళ గుడెబల్లూరు గ్రామ శివారులో మేకలు కాస్తుండగా హఠాత్తుగా ఫిడ్స్ వచ్చి గుండెపోటుతో మృతి చెందిందని స్థానికులు తెలిపారు. మృతురాలి కుమారుడు రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్ తెలిపారు.